# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో మరోసారి వరంగల్ ఎంపీ

## డాక్టర్ కావ్యకి చోటు

2 లో

సంపుటి : 01 | సంచిక : 324 | వరంగల్ | ఆదివారం, 04 అక్టోబర్ 2026 | పేజీలు : 02

# అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు

- పార్టీల ప్రతినిధులు పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన
- పాత జాబితాలో పేరు ఉన్నా కొత్తగా నిర్దేశిత విధానంలో దరఖాస్తు
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, పాలకుర్తి వాణి: అర్హులైన పట్టభద్రులు ఫారం 18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పట్టభద్రులైన ఓటర్లు ఓటరుగా నమోదు చేసుకోవడంపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం వెలువరించిన నియమ నిబంధనలు, దరఖాస్తు చేసే విధానం, గడువు, తదితర వివరాలను కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఉడుత రవి యాదవ్, భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి రావెల రవి, బీజేపీ పార్టీ ప్రతినిధి బి. జగదీష్, సీపీఎం పార్టీ ప్రతినిధి జోగు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమం పథకాలపై గిరిజన సంక్షేమం, సాంఘిక సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో వివిధ అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





## సోమేశ్వర స్వామికి పుష్పాలంకరణ



**పాలకుర్తి రాణి, పాలకుర్తి :** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రదోషకాలంలో పంచామృతాలతో సుగంధ ద్రవ్యములతో విశేషంగా నమక చమకములతో అభిషేకాలు నిర్వహించారు. గర్భాలయ దీపోత్సవం, పంచ హారతులు, నక్షత్ర హారతులతో నీరాజనం స్వామివారికి విశేషంగా పారిజాత పుష్పాలతో అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు దేవగిరి అనిల్ శర్మ పాల్గొన్నారు.




## ఎన్నికల సంఘం నిర్ణయాలపై అనుమానాలు

### సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్, సీపీఎం ర్యాలీకి నిర్ణయం

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన రాజ్యాంగ సంస్థ అని, కోట్లాది మంది ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం నిర్ణయాలపై అనుమానాలు తలెత్తడం ఆందోళనకరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ వాపోయారు. ఆయన అధ్యక్షతన పాలకుర్తిలో సమావేశం నిర్వహించారు. సీపీఎం మండల పార్టీ శాఖ అధ్యక్షుడు మాచర్ల సారయ్య సంఘీభావం తెలిపారు. సీఈసీ నిర్ణయాలకు వ్యతిరేకంగా సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టాలని మండల శాఖ నిర్ణయించింది. కార్యక్రమానికి కాంగ్రెస్ సీపీఎం నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ అధ్యక్షుడు గిరగాని కుమార్ గౌడ్ , మాజీ దేవస్థానం చైర్మన్ చిలువేరి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి పన్నీర్ వెంకన్న, ఐలేశ్ వెంకన్న, మాదాస్ హరీష్, రవి, సిపిఎం నాయకులు సోమసత్యం, ఏదునూరి మాదర్, చిట్యాల సోమన్న తదితరులు పాల్గొన్నారు.



## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శారదను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారద ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నేరెళ్ల శారద కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సందర్భంగా స్నేహపూర్వకంగా చర్చించారు. మహిళలకు అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ నేరెళ్ల శారద కి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## 6న కొడకండ్లలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ర్యాలీ

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** టీపీసీసీ పిలుపు మేరకు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కొడకండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సురేష్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సురేష్ నాయుడు మాట్లాడుతూ ఇండియా కూటమి, సీపీఐ, సీపీఐ(ఎంఎల్), కాంగ్రెస్ తదితర భాగస్వామ్య పార్టీల నాయకులు పాల్గొని, ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 6వ తేదీన కొడకండ్ల మండల కేంద్రంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ర్యాలీని విజయవంతం చేసేందుకు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమత సతీష్, గానే నాగరాజు, ధర్మారపు బిక్షపతి, రాజేష్ నాయక్, శ్రీనివాస్, రవీందర్, మధుసూదన్, యాకయ్య, యాకేష్ యాదవ్, గాజుల సుజాత, వెంకన్నతో పాటు వివిధ హోదాల్లో ఉన్న ఇండియా కూటమి, కాంగ్రెస్ మరియు భాగస్వామ్య పార్టీల నాయకులు పాల్గొన్నారు.






## జనగామలో పీఎం సూర్య ఘర్ పై అవగాహన

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పీఎం సూర్య ఘర్-ముఫ్త్ బిజిలి యోజనలో భాగంగా సేవా సేతు అభియాన్ అవగాహన సదస్సు సూపరింటెండింగ్ ఇంజినీర్ సంపత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ హాజరయ్యారు. రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు, ప్రభుత్వ సబ్సిడీ, దరఖాస్తు విధానం, బ్యాంకు రుణాలు, నెట్ మీటరింగ్ తదితర అంశాలపై బ్యాంకు, సోలార్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. రూఫ్‌టాప్ సోలార్ రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో మరోసారి వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్యకి చోటు



**పాలకుర్తి వాణి, హనుమకొండ :** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, డాక్టర్ కడియం కావ్యకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ *హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ (2026-27)లో సభ్యురాలిగా మరోసారి అవకాశం లభించింది. 2026 సెప్టెంబర్ 26 నుంచి ఈ కమిటీలో ఎంపీ డా.కడియం కావ్య సభ్యురాలిగా నామినేట్ అయినట్లు రాజ్యసభ సెక్రటేరియట్ అధికారికంగా పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటేరియట్ డైరెక్టర్ (హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్) భూపేంద్ర భాస్కర్ గారు అక్టోబర్ 3న ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారికి అధికారిక లేఖ పంపారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341